క్లుప్తంగా

సీఎంఆర్ఎఫ్‌తో పేదలకు భరోసా



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

హత్నూర(సంగారెడ్డి): సీఎం సహాయనిధి పథకం ప్రవేశపెట్టి ప్రభుత్వం పేదలకు భరోసా కల్పిస్తోందని నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం హత్నూర మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన చిన్న దుర్గమ్మ సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. కార్యక్రమంలో మాజీ సిటీ డైరెక్టర్ ప్రభాకర్‌రెడ్డి, నాయకులు అజ్మత్‌అలీ, హరిశంకర్‌గౌడ్ పాల్గొన్నారు.

పట్టా పాసుపుస్తకాలు పంపిణీ చేయాలి



వినతిపత్రం అందజేస్తున్న సీఐటీయూ నాయకులు, రైతులు

జహీరాబాద్ టౌన్: రైతులకు పట్టా పాసుపుస్తకాలను అందజేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రాంచందర్ అన్నారు. పట్టాపాసుపుస్తకాలు అందజేయాలని డిమాండ్ చేస్తూ కోహీర్ మండలంలోని మాచిరెడ్డిపల్లి గ్రామ రైతులు శుక్రవారం ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రాంచందర్ మాట్లాడుతూ గ్రామంలోని 81 సర్వే నంబర్‌కు సంబంధించి కొంతమంది రైతులకు పట్టా పాసు పుస్తకాలు రాగా మరికొందరికి ఇవ్వలేదన్నారు. దీంతో రైతుబంధు తదితర సంక్షేమ పథకాలు అందడంలేదని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతులందరికీ పట్టా పాసు పుస్తకాలు అందజేయాలని కోరారు. లేని పక్షంలో ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.

సమ్మె నోటీసు అందజేత



సమ్మె నోటీసు అందజేస్తున్న ఆపరేటర్లు

ఝరాసంగం(జహీరాబాద్): ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించకపోతే సమ్మెకు దిగుతామని తెలుపుతూ ఈ- పంచాయతీ ఆపరేటర్లు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సూపరింటెండెంట్ మారుతి వినోబాకు శుక్రవారం సమ్మె నోటీసు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా చాలీచాలని వేతనాలతో విధులు నిర్వహిస్తున్నామని, ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. సమ్మె నోటీసు అందించిన వారిలో మండల ఈ-పంచాయతీ ఆపరేటర్లు ఈరన్న, మహిపాల్‌రెడ్డి, జగదీశ్వర్ పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి కృషి



మాట్లాడుతున్న ఎంపీపీ రవీందర్‌గౌడ్

జిన్నారం(పటాన్‌చెరు): మండల పరిధిలోని శివానగర్‌లోని బసవేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని ఎంపీపీ రవీందర్‌గౌడ్ తెలిపారు. బసవేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయం చుట్టూ ప్రహారీని నిర్మించేవిధంగా చర్యలు తీసుకుంటానని హామీనిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వడ్డె కృష్ణ, నాయకులు నర్సింహులు, మహేష్‌గౌడ్, నరేందర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

రాచన్నస్వామి ఆలయ హుండీ లెక్కింపు

కోహీర్(జహీరాబాద్): మండల పరిధిలోని బడంపేట గ్రామ శివారులోని వీరభద్ర రాచన్నస్వామి ఆలయ మూడు నెలల హుండీ లెక్కింపు శుక్రవారం మధ్యాహ్నం ప్రారంభించారు. ఆలయ హుండీ ద్వారా రూ. 5,37,837 నగదు ఆదాయం వచ్చినట్లు శనివారం దేవాదాయ ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ శివరాజ్ తెలిపారు. కార్యక్రమలో ఇన్‌స్పెక్టర్ రంగారావు, కార్యనిర్వాహణ అధికారి శివరుద్రప్ప, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

● మంత్రికి జ్ఞాపిక బహూకరణ



మంత్రి కేటీఆర్‌కు జ్ఞాపిక అందజేస్తున్న నాయకుడు మోహిద్‌ఖాన్, ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నారాయణఖేడ్: ఖేడ్‌కు చెందిన బీఆర్ఎస్ రాష్ట్ర మైనార్టీ నాయకులు మోహిద్‌ఖాన్, ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి శుక్రవారం ప్రగతిభవన్‌లో మంత్రి కేటీఆర్‌ను కలిసి జ్ఞాపికను బహూకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగా నిర్మించిన సచివాలయం, సచివాలయ ఆవరణలో నిర్మించిన మసీదుతో కలిపి ప్రత్యేకంగా రూపొందించిన జ్ఞాపికను అందజేశారు. మసీదును ట్రిపుల్ ఎం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలపర్స్ ఆధ్వర్యంలో నిర్మించగా దానికి మోహిద్‌ఖాన్ ఎండీగా ఉన్నారు.

● ఎమ్మెల్సీ కవితకు శుభాకాంక్షలు



ఎమ్మెల్సీ కవితతో మాట్లాడుతున్న కార్పొరేటర్లు

రామచంద్రాపురం(పటాన్‌చెరు): చట్టసభల్లో మహిళలకు 30శాతం రిజర్వేషన్ కల్పించే బిల్లుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిన సందర్భంగా కార్పొరేటర్లు పుష్ప, సింధు శుక్రవారం ఎమ్మెల్సీ కవితను ఆమె నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చట్టసభల్లో మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదించాలని ఎమ్మెల్సీ కవిత పలుమార్లు పోరాటం చేశారని గుర్తు చేశారు.

బీఆర్ఎస్‌తోనే గ్రామాల అభివృద్ధి

● ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి



దుకాణ సముదాయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

పటాచెరు: బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అన్నారు. పటాన్‌చెరు మండల పరిధిలోని భానూరు, నందిగామ గ్రామాల్లో రూ.3,45 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను శుక్రవారం ప్రారంభించారు. అదేవిధంగా పాటి గ్రామంలో రూ.15 లక్షలతో చేపట్టనున్న దర్గా ప్రహరీ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వాల హయాంలో అభివృద్ధికి దూరంగా ఉన్న గ్రామాలు నేడు సీఎం కేసీఆర్ నాయకత్వంలో అభివృద్ధి పథంలో దూసుకెళ్తున్నాయని తెలిపారు. అన్నివర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తోందని తెలిపారు. అర్హులైన వారికి 75 గజాల ఇళ్లస్థలం అందించేందుకు లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నామని వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ సుష్మాశ్రీ., జెడ్పీటీసీ సుప్రజ, వైస్ ఎంపీపీ స్వప్న, సర్పంచులు ఉమావతిగోపాల్, శ్రీనివాస్, లక్ష్మణ్, ఎంపీటీసీలు నాగజ్యోతి లక్ష్మణ్, యాదగిరి, కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



రామచంద్రాపురం: స్వచ్ఛ సర్వేక్షన్‌లో పాల్గొన్న విద్యార్థులు

● మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్

రామచంద్రాపురం(పటాన్‌చెరు): పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని తెల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ అన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని వెలిమెల ప్రభుత్వ మోడల్ పాఠశాల ఆవరణలో విద్యార్థులు చెత్తచెదారాన్ని తొలగించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ పరిసరాల శుభ్రతను పాటించాలని, ప్లాస్టిక్ వాడకంపై వీలైనంత మేరకు దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాంప్రసాద్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

నారాయణఖేడ్: స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినులు స్వచ్ఛ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ శానిటరీ అధికారి శ్రీనివాస్ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత ఆవశ్యకతను వివరించారు. నేను, నా కుటుంబం, నా ఇల్లు, నా పట్టణం, నా కార్యాలయం, పని ప్రదేశంలో పరిశుభ్రతతో ఖేడ్‌ను స్వచ్ఛ పట్టణంగా మార్చడానికి తమ వంతుగా కృషిచేస్తామని విద్యార్థినులు, ఉపాధ్యాయులు, సిబ్బంది చేత ప్రతిజ్ఞ చేయించారు.

విద్యార్థినులకు అవగాహన

జిన్నారం(పటాన్‌చెరు): బొల్లారం మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థినులకు న్యాప్‌కిన్ ప్యాడ్ వాడకంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్‌బీఐ మేనేజర్ అనిత, కేర్‌ఓసేఫ్ ఆర్గనైజేషన్ తనిశ న్యాప్‌కిన్ పాడ్స్‌ల వాడకం, తదితర విషయాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. అనంతరం న్యాప్‌కిన్ పాడ్స్‌ను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం మంగీలాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



నారాయణఖేడ్: స్వచ్ఛ ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థినులు



జిన్నారం: అవగాహన కల్పిస్తున్న ఆర్గనైజర్లు

ఉత్సవాలకు హాజరు

మునిపల్లి(అందోల్): మధ్యప్రదేశ్‌లో శంకరాచార్యులు విగ్రహ ఆవిష్కరణ ఉత్సవాలకు ఆ రాష్ట్ర సీఎం శివరాజ్‌సింగ్ చౌహాన్ ఆహ్వానం మేరకు మునిపల్లికి చెందిన భగవద్భక్త పరమ పూజ్య పాదగురు రాజయోగి వెంకటస్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా గురువారం నిర్వహించిన కార్యక్రమంలో స్వామిజీలతో కలిసి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

ముదిరాజ్‌లను గుర్తించాలి

జిన్నారం(పటాన్‌చెరు): ముదిరాజ్‌లకు ఎమ్మెల్యే టికెట్‌లను కేటాయించాలని డిమాండ్ చేస్తూ గుమ్మడిదల గ్రామంలో ముదిరాజ్ సంఘాల నాయకులు శుక్రవారం రిలే నిరాహార దీక్షను చేపట్టారు. కార్యక్రమంలో పాల్గొన్న ముదిరాజ్ సంఘాల నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో లక్షల సంఖ్యలో ముదిరాజ్‌లు ఉన్నా ఒక్క ఎమ్మెల్యే సీటు కూడా ముదిరాజ్‌లకు కేటాయించకపోవటం సరైంది కాదన్నారు. సీఎం కేసీఆర్ ముదిరాజ్‌లకు ఎమ్మెల్యే టికెట్ కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పటాన్‌చెరు ఎమ్మెల్యే టికెట్‌ను నీలం మధుకు కేటాయించాలని సీఎంను నాయకులు కోరారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల ముదిరాజ్ సంఘాల నాయకులు, ఎస్ఎంఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.

గ్యాస్ సిలిండర్ పేలి.. ఇద్దరికి గాయాలు

సదాశివపేట (సంగారెడ్డి): సదాశివపేట పట్టణంలోని సాయిరాం కాలనీలో వైష్ణవి నాగ వంశీకుమార్ ఎలక్ట్రికల్, గ్యాస్ ఫిల్లింగ్ సెంటర్లో శుక్రవారం సాయంత్రం గ్యాస్ సిలిండర్ పేలింది. దీంతో షాపు యజమాని సంతోష్‌కుమార్, పక్కన ఉన్న టైలర్‌షాపు యజమాని మధుకు తీవ్ర గాయలయ్యాయి. చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

సంక్షిప్త వార్తలు

◆ ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి

సంగారెడ్డి టౌన్: పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు బుచెంద్ర మాట్లాడుతూ పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టేందుకు అన్ని పార్టీల నాయకులు మద్దతు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

◆ బీజేవైఎం అధ్యక్షుడిగా రుషబ్‌దాదా

జహీరాబాద్ టౌన్: బీజేవైఎం జహీరాబాద్ పట్టణ నూతన అధ్యక్షుడిగా రుషబ్‌దాదా నియమితులయ్యారు. ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సోమ అనిల్, నియోజకవర్గం కన్వీనర్ నరేష్‌పాటిల్ ఆధ్వర్యంలో శుక్రవారం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శులుగా గురు, సునీత్, ఉపాధ్యక్షులుగా ఉప్పరి రాజేష్, సాయిగణేష్, సర్దార్సరాయ్ యాదవ్, మణికంఠ, సహాయ కార్యదర్శులుగా హుండీకర్ సంగు, ఈశ్వర్‌సింగ్, వీరభద్ర, అభిషేక్, ఆకాష్, ప్రేమ్ ఎన్నికయ్యారు.

◆ మహాధర్నాకు తరలిన కల్లుగీత కార్మికులు

నారాయణఖేడ్: తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఇందిరాపార్కు వద్ద కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మహాధర్నాకు ఖేడ్ డివిజన్ నుంచి కార్మికులు అధికసంఖ్యలో తరలివెళ్లారు.

◆ బీజేపీలో చేరిక

జహీరాబాద్: బీజేపీ రాష్ట్ర నాయకుడు, డీసీసీబీ మాజీ చైర్మన్ జైపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల పరిధిలోని ఖాశీంపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు చెందిన పలువురు కార్యకర్తలు బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా జైపాల్‌రెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాంచందర్ రాజనర్సింహా, జిల్లా అధికార ప్రతినిధి సుధీర్ కుమార్, నాయకులు శ్రీనివాస్‌గౌడ్, బుచ్చిరెడ్డి, రాచన్న, మోహన్, తుకారాం, అప్సర్ పాల్గొన్నారు.

◆ ఆర్థికసాయం

జిన్నారం(పటాన్‌చెరు): మండల పరిధిలోని గుమ్మడిదల గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు సుధాకర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఈ సందర్భంగా ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు గోదావరి శుక్రవారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి రూ.40వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. ఆమె వెంట బీజేపీ నాయకులు యాదగిరి, అంజిరెడ్డి, భాస్కర్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

◆ హిందూ ధర్మ పరిరక్షణకు పాటుపడాలి

వట్‌పల్లి(అందోల్): హిందూ ధర్మ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని బీచ్కుంద పీఠాధిపతి సోమలింగ శివాచార్యులు అన్నారు. మండల పరిధిలోని నాగులపల్లి గ్రామంలో నల్లపోచమ్మ నూతన ఆలయ నిర్మాణానికి శుక్రవారం భూమిపూజ చేశారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

◆ రేపు 51వ వసంతాల మహోత్సవం

నారాయణఖేడ్: ఖేడ్‌లో దివంగత రాజ్‌కుమార్ షెట్కార్‌తో పాటు ఆయన స్నేహితులు కలిసి ఏర్పాటు చేసిన వినాయక నవరాత్రి మంటపం 50ఏళ్ల పూర్తిచేసుకుని 51వ ఏడాదిలోకి అడుగుపెట్టిన సందర్భంగా ఆదివారం 51వ వసంతాల ఉత్సవాలను నిర్వహించనున్నట్లు ఖేడ్ గణేష్ ఉత్సవ కమిటీ బాధ్యులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు వివిధ మండపాల నిర్వాహకులకు సన్మానించనున్నట్లు తెలిపారు.

◆ మహిళా బిల్లు ఆమోదంపై సంబురాలు

జహీరాబాద్: చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించేందుకు చట్టం తీసుకురావడం పట్ల జాగృతి జిల్లా నాయకురాలు అనూషమ్మ ఆధ్వర్యంలో శుక్రవారం జహీరాబాద్‌లో సంబురాలు జరుపుకున్నారు.

◆ 14 మందికి కోవిడ్ ర్యాపిడ్ టెస్టులు

పటాన్‌చెరు టౌన్: పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో కరోనా నిర్ధారణ పరీక్షలు కొనసాగుతున్నాయి. శుక్రవారం 14 మందికి కోవిడ్ ర్యాపిడ్ యాంటీజన్ టెస్టులు నిర్వహించగా అందులో అందరికీ నెగిటివ్ వచ్చిందని నిర్వాహకులు మనోహర్ తెలిపారు. అదేవిధంగా ఆర్టీపీసీఆర్ టెస్టులు 12 మందికి నిర్వహించినట్లు తెలిపారు.

మౌలిక వసతులకు ప్రాధాన్యం

● మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి



డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేస్తున్న మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి

పటాన్‌చెరు: మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం కల్పిస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డు పీజేఆర్ ఎన్‌క్లేవ్‌లో నిర్మించనున్న డ్రైనేజీ నిర్మాణ పనులకు శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమీన్‌పూర్ మున్సిపాలిటీ క్లీన్ అండ్ గ్రీన్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్ మహాదేవరెడ్డి, కల్పన ఉపేందర్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యులు తలారి రాములు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శేఖర్, మహేందర్‌రెడ్డి, నల్ల మాధవరెడ్డి, కొండకల శ్రీనివాస్, కొల్లూరి యాదగిరి, చౌటకూరి మహిపాల్‌రెడ్డి, ఆంజనేయులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

వార్డుసభ్యుల వాకౌట్



సమావేశంలో పాల్గొన్న సర్పంచ్, వార్డు సభ్యులు

జిన్నారం(పటాన్‌చెరు): మండలంలోని గడ్డపోతారం గ్రామ పంచాయతీ అత్యవసర సమావేశాన్ని శుక్రవారం సర్పంచ్ ప్రకాశ్‌చారి అధ్యక్షతన నిర్వహించారు. నిర్మాణాలు లేకున్నా ఇంటి నంబర్లను కేటాయించిన విషయం తెలిసిందే.. కాగా ఈ విషయమై సర్పంచ్ ప్రకాశ్‌చారి సభ్యులతో చర్చించారు. గ్రామ పంచాయతీకి సంబంధం లేకుండా ఇంటి నంబర్లను కేటాయించారని, ఈ విషయమై తీర్మానం చేయాలని సర్పంచ్‌తో పాటు ఇతర సభ్యులు వివరించగా వార్డుసభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పంచాయతీకి సంబంధం లేకుండా ఇంటి నంబర్లను కేటాయించినప్పుడు తీర్మానం ఎందుకు చేయాలని ఆరోపిస్తూ సమావేశం నుంచి సభ్యులు వాకౌట్ చేశారు. ఇంటి నంబర్ల కేటాయింపు విషయాన్ని డీపీఓ, కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని సభ్యులు తెలిపారు.

గణనాథుడికి ఘనంగా పూజలు



గణేశ్‌డికి పూజలు చేస్తున్న నీలం మధు



పటాన్‌చెరు: గణనాథుడికి పూజలు చేస్తున్న భక్తులు

పటాన్‌చెరు టౌన్: మండల పరిధిలోని ఇస్నాపూర్ గ్రామంలో ఆటో యూనియన్, పద్మారావు నాగర్ కాలనీ, తేజ కాలనీ, వివేకానంద గణేష్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడికి ఎన్ఎంఆర్ వ్యవస్థాపక అధ్యక్షుడు నీలం మధు ముదిరాజ్ శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయనను మండపాల నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో యువజన సంఘాలు, యువసేన సభ్యులు పాల్గొన్నారు.

అమీన్‌పూర్ మున్సిపాలిటీలో..

పటాన్‌చెరు: అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని వివిధ కాలనీలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను శుక్రవారం మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భగా గణపతికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కల్పనఉపేందర్‌రెడ్డి, కొల్లూరు చంద్రకళ గోపాల్, బిజిలి రాజు, నవనీత జగదీష్, మంజుల ప్రమోద్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యులు తలారి రాములు తదితరులు పాల్గొన్నారు

జిన్నారంలో..

జిన్నారం(పటాన్‌చెరు): జిన్నారం, గుమ్మడిదల మండలాల్లోని ఆయా గ్రామాల్లో శుక్రవారం వినాయకుడికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మండపం నిర్వాహకులు భక్తులకు అన్నదానం చేశారు.

కుంకుమార్చన, ప్రత్యేక పూజలు

పటాన్‌చెరు: అమీన్‌పూర్ మండల పరిధిలోని శ్రీకృష్ణ దేవరాయ కాలనీ ఫేస్-2 గణపతి మండపం వద్ద వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం కాలనీకి చెందిన మహిళలు కుంకుమ అర్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు.



జిన్నారం: అన్నారంలో స్వామివారి సన్నిధిలో భక్తులు



కల్హేర్: వినాయకుడికి పూజలు చేస్తున్న నాయకులు

కల్హేర్‌లో...

కల్హేర్(నారాయణఖేడ్): నిజాంపేట మండలంలోని బాచేపల్లిలో రైతుబిడ్డ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వినాయకుడికి శుక్రవారం ఘనంగా పూజలు చేశారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు ప్రవీణ్‌గౌడ్, అశోక్, సుదర్శన్, శ్రీకాంత్, చరణ్, శ్రీహరి, శివకుమార్, సంగయ్య, సాయిలు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి



రామచంద్రాపురం: నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

రామచంద్రాపురం(పటాన్‌చెరు): అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి నరసింహారెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం రామచంద్రాపురం పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీలు కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 12 రోజులుగా అంగన్‌వాడీలు సమ్మె చేస్తున్నా పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వం స్పందించేవరకు సమ్మె కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీలు కల్పన, క్షమాదేవి, విజయలక్ష్మి, మంజుల, సుజాత తదితరులు పాల్గొన్నారు.

సమ్మెకు బీజేపీ మద్దతు

వట్‌పల్లి(అందోల్): అంగన్‌వాడీ చేపట్టిన సమ్మెకు బీజేపీ తరఫున సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామని ఓబీసీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చంద్రశేఖర్ తెలిపారు. వట్‌పల్లి తహసీల్దారు కార్యాలయం వద్ద చేస్తున్న అంగన్‌వాడీల సమ్మెలో పాల్గొని మద్దతు తెలిపారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు అశోక్‌కుమార్, ఉపాధ్యక్షుడు శివమూర్తి, యాదయ్య, ప్రధాన కార్యదర్శి అనిల్‌కుమార్, నాయకులు పాల్గొన్నారు.

ఐఎన్‌టీయూసీ సంపూర్ణ మద్దతు...

పటాన్‌చెరు టౌన్: అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మెకు ఐఎన్‌టీయూసీ సంపూర్ణ మద్దతు ఉంటుందని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు నర్సింహారెడ్డి అన్నారు. పటాన్‌చెరు ఎంపీడీఓ దుకాణ సముదాయం ఎదుట అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మెకు శుక్రవారం ఆయన సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు, చంద్రమౌళి, మహిళా నాయకురాలు ఏసుమణి, సుగుణ, గాయత్రి, లకిష్మ, మంజుల, రూప పాల్గొన్నారు.



నారాయణఖేడ్ ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు

అంగన్‌వాడీల వినూత్న నిరసన

నారాయణఖేడ్: అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె శుక్రవారంతో 12వ రోజుకు చేరుకుంది. సమ్మెలో భాగంగా ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీలు నల్లని దుస్తులు ధరించి ఆర్డీఓ కార్యాలయం నుంచి ర్యాలీగా వెళ్లి పోలీస్‌స్టేషన్ వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకుడు చిరంజీవి, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు నర్సింహులు, అంగన్‌వాడీల సంఘం బాధ్యులు నాగేశ్వరి, వీణాకుమారి, శాంతాబాయి, పూలమ్మ, విద్యావతి, స్వరూప, అనురాధ, సత్యనిర్మల, లక్ష్మి, పుణ్యవతి, శ్యామల, పద్మ, అనిత, బాలమణి, నాగమణి పాల్గొన్నారు.